

త్రిపురారంలో బతుకమ్మ చీరెలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్, ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రామచందర్‌నాయక్.

# ఆడబిడ్డల పెద్దన్న సీఎం కేసీఆర్

- నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్
- బతుకమ్మ చీరెలు, క్రీడాకిట్ల పంపిణీ

త్రిపురారం, అక్టోబర్ 6: ఆడబిడ్డల పెద్దన్నగా సీఎం కేసీఆర్ వ్యవహరిస్తున్నారని మహిళల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మహిళలకు బతుకమ్మ చీరెలు పంపిణీ చేసి మాట్లాడారు. రాష్ట్రంలో సబ్బండ వర్గాల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని, కొంతమంది రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను చూసి ప్రతిపక్ష నాయకులు భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. అనంతరం యువతకు క్రీడా కిట్లను పంపిణీ చేశారు. మండల కేంద్రంలో రూ.20లక్షల నిర్మించిన పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. కార్యక్రమాల్లో రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రామచందర్‌నాయక్, నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్ష, కార్యదర్శులు బహునూతల నరేందర్, వెంకటాచారి, జిల్లా ఆర్‌ఎస్‌ఎస్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కామెర్ల జానయ్య, సర్పంచులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, చెవుల రామయ్య, మాద ధనలక్ష్మి, అవిరెండ్ల సైదులు, చందునాయక్ పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు వరం సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీం

హాలియా : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీం వరంలాంటిదని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అన్నారు. హాలియాలోని ప్రాథమిక పాఠశాలలో ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, నియోజకవర్గ ప్రత్యేకాధికారి రాజ్‌కుమార్, హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జవ్వాజి వెంకటేశం, మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి, ఎంఈఓలు బాలూనాయక్, తరి రాము, ప్రధానోపాధ్యాయుడు చంద్రుడునాయక్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరికలు

హాలియా : కాంగ్రెస్‌కు ఓటేస్తే ప్రజలను అధోగతి పాలు చేస్తారని, బీఆర్‌ఎస్ గెలిస్తేనే పురోగాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అన్నారు. గురువారం రాత్రి అనుముల మండలం మదారిగూడేనికి చెందిన 50 మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి గులాబీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన కొనసాగుతున్నదన్నారు. బీఆర్‌ఎస్‌లో చేరిన వారిలో సైదులు, గడ్డం రమేశ్, బొడ్డు శంకర్, మామిడి జానయ్య, గువ్వ భిక్షం, అందుగుల కలమ్మ ఉన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కుందారపు సైదులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోశం శ్రీనివాస్‌గౌడ్, పాక్స్ వైస్ చైర్మన్ గజ్జల శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎన్నమల్ల సత్యం, రావులపాటి వెంకయ్య, సైదాచారి, మామిడి సైదులు, సతీశ్, బూర్గు సైదులు, షకీర్, ఆవుల సైదులు, ఆవుల వెంకటయ్య, కుందారపు యాదగిరి, ఆవుల శ్రీను పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్ పటిష్టతకు కార్యకర్తలు కృషి చేయాలి

- జడ్పీ వైస్‌చైర్మన్ ఇరిగి పెద్దులు



హాలియాలో బీఆర్‌ఎస్ జెండాలను ప్రదర్శిస్తున్న నాయకులు

హాలియా, అక్టోబర్ 6 : బీఆర్‌ఎస్ పటిష్టతకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవల్లి విజయేందర్ రెడ్డి అన్నారు. ఇంటింటికీ జెండ పండుగ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అనుముల మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులకు పార్టీ జెండాలు, కండువాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కురాకుల వెంకటేశ్వరు, మండల ప్రధాన కార్యదర్శి ఎన్నమల్ల సత్యం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోశం శ్రీనివాస్‌గౌడ్, ఉడ్తూరి శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ వెంకటయ్య, మున్సిపల్ కౌన్సిలర్ నల్లబోతు వెంకటయ్య, పంగ లక్ష్మన్, యడవల్లి నాగరాజు పాల్గొన్నారు.

## డీసీసీబీ డైరెక్టర్‌గా రాంచందర్

యాదగిరిగుట్ట, అక్టోబర్ 6 : నల్లగొండ డీసీసీబీ డైరెక్టర్‌గా మండలంలోని రామాజీపేట గ్రామానికి చెందిన మొగిలిపాక రాంచందర్ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం నల్లగొండలోని డీసీసీబీ కార్యాలయంలో రాంచందర్‌కు డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి నియామక పత్రం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు మొగిలిపాక రమేశ్, మండల సెక్రటరీ జనరల్ ఆరే స్వామి గౌడ్, బీఆర్‌ఎస్ జిల్లా బీసీ సెల్ నాయకులు గడ్డం చంద్రం, మండల నాయకులు మొగిలిపాక భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

- ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్
- కాంగ్రెస్ నుంచి 40 కుటుంబాలు బీఆర్‌ఎస్‌లో చేరిక



కాంగ్రెస్ కార్యకర్తలను బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

దేవరకొండ, అక్టోబర్ 6 : పార్టీలకతీతంగా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని దేవరకొండ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పీఏపల్లి మండలం వద్దిపట్ల నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన 40 కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిలో తాము భాగస్వాములు కావాలని ఇతర పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. పార్టీలో చేరిన వారు రూ.100 చెల్లించి సభ్యత్వ పొందాలని, ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు బీమా కింద బాధిత కుటుంబాలకు రూ.2లక్షలు అందుతాయని తెలిపారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నాని చెప్పారు. ప్రతి నెలా గ్రామాలు, మున్సిపాలిటీల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు వల్లపురెడ్డి, రాయినబోని శ్రీనివాస్‌యాదవ్, ముసలయ్య, మాజీ సర్పంచ్ వెంకటయ్య, శ్రీను పాల్గొన్నారు

## మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ చీరెలు

దేవరకొండ : ప్రభుత్వం అందజేస్తున్న బతుకమ్మ చీరెలు మన సంస్కృతి, సంప్రదాయయాలకు ప్రతీక అని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్‌భవన్‌లో మహిళలకు బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారు. అనంతరం యువతకు స్పోర్ట్స్ కిట్స్‌ను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీలు మాధవరం సునీతాజనార్దన్‌రావు, వంగాల ప్రతాప్‌రెడ్డి, జడ్పీటీసీ కేతావత్ లాలునాయక్, రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్, నేనావత్ శ్రీను, మునగాల అంజిరెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రమావత్ దస్రునాయక్ పాల్గొన్నారు.

## ఇండ్ల పట్టాల పంపిణీ

మాల్ : చింతపల్లి మండలంలోని బట్టుగూడెం, కిష్టరాయినిపల్లికి చెందిన పేద కుటుంబాలకు జీఓ 58 కింద ఇండ్ల పట్టాలను శుక్రవారం ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ స్థలంలో తాత్కాలికంగా నివాసాలు ఏర్పాటు చేసుకున్న వారికి పూర్తి హక్కు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ జీఓను తీసుకొచ్చిందన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, తాసీల్దార్ మహ్మద్ శంశుద్దిన్, డిప్యూటీ తాసీల్దార్ హర్షద్, ఆర్ఐ యాదయ్య, పాల్గొన్నారు.

## సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకం ప్రారంభం

దేవరకొండ : పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, డీఈఓ భిక్షపతి, ఆర్డీఓ శ్రీరాములు, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు టీవీఎన్‌రెడ్డి, ఎంఈఓ మాత్రునాయక్, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ప్రగతి పథంలో గ్రామాలు

దేవరకొండ రూరల్ : బీఆర్‌ఎస్ పాలనలో గ్రామాలు ప్రగతి పథంలో పయణిస్తున్నాయని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మండలంలోని పద్మట్‌పల్లిలో రూ.20లక్షలతో పల్లె దవఖాన, పాత్లావత్‌తండా(పి)లో రూ.20లక్షలతో పంచాయతీ భవనం, ధర్మతండాలో రూ.2.40కోట్లతో, ఎర్రబిచ్యతండాలో రూ.2కోట్లతో బీటీ రోడ్డు పనులు, కొండభీమనపల్లిలో రూ.5లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. కాసారంలో రూ.30లక్షలు, మైనంపల్లిలో రూ.45లక్షలు, మడమడకలో రూ.40 లక్షలు, అమ్మటోనిగూడెంలో రూ.20లక్షలు, చింతబావిలో రూ.30లక్షలు, తెలుగుపల్లిలో రూ.30లక్షలు, బుడ్డతండాలో రూ.30లక్షలతో అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సలహాదారు మారుపాక సురేశ్‌గౌడ్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాశ్, పీఏసీఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు టీవీఎన్‌రెడ్డి, మునికుంట్ల వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

# అర్హులందరికీ డబుల్ బెడ్రూం ఇండ్లు

- ఆర్డీఓ శ్రీరాములు



లబ్ధిదారుల ఎంపికలో మాట్లాడుతున్న ఆర్డీఓ శ్రీరాములు

చందంపేట, అక్టోబర్ 6 : అర్హులందరికీ డబుల్ బెడ్రూం ఇండ్లను డ్రా పద్ధతిన కేటాయించడం జరుగుతుందని దేవరకొండ ఆర్డీఓ శ్రీరాములు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో డబుల్ బెడ్రూం ఇండ్లకు దరఖాస్తు చేసుకున్న వారిని డ్రా పద్ధతిన ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గాగిళ్లాపురం గ్రామంలో 25 డబుల్ బెడ్రూం ఇండ్లను నిర్మించినట్లు తెలిపారు. 52 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో అర్హులను గుర్తించి డ్రా పద్ధతిన ఎంపిక చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పార్వతి, జడ్పీటీసీ బుజ్జి, తాసీల్దార్ రాములు, ఎంపీడీఓ రాములునాయక్, ఆర్ఐ నజీర్ పాల్గొన్నారు.



మహిళలకు బతుకమ్మ చీరెలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ మంచికంటి వెంకటేశ్వర్లు

## బతుకమ్మ చీరెల పంపిణీ

గుర్రంపోడు, అక్టోబర్ 6 : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షుడు మంచికంటి వెంకటేశ్వర్లు బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారు. అనంతరం మండలంలోని 37 గ్రామపంచాయతీలకు క్రీడా సామాగ్రి అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీపాద సుధాకర్, ఎంఈఓ తరి రాములు, ఎంపీఓ దుర్గాప్రసాద్, వైస్ ఎంపీపీ వజ్జ రామేశ్వరీధనుంజయ్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గజ్జల చెన్నారెడ్డి పాల్గొన్నారు.

## నేడు చందంపేటలో ఎమ్మెల్యే పర్యటన

చందంపేట, అక్టోబర్ 6 : చందంపేట మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ శనివారం పాల్గొననున్నట్లు బీఆర్‌ఎస్ మండలాధ్యక్ష, ఉపాధ్యక్షులు ముత్యాల సర్వయ్య, యాసాని రాజవర్ధన్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మానావత్‌తండా, గన్నెర్లపల్లి, పకీర్‌తండా, యల్మగూడెం, హంక్యతండా, కోరుట్ల, మోత్యతండా, తెల్దేవర్‌పల్లి, పాత తెల్దేవర్‌పల్లి, బొల్లారం, యల్మలమంద, గువ్వలగుట్ట గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

## ఎంకేఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా రవి

దేవరకొండ, అక్టోబర్ 6 : పట్టణంలోని ఎంకేఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా రమావత్ రవి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇదే కళాశాలలో బీకాం డిగ్రీ పూర్తి చేసి అదే కళాశాల ప్రిన్సిపాల్‌గా రావడం సంతోషంగా ఉందని ఆయన పేర్కొనారు. ఈ సందర్భంగా అధ్యాపకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో శంకర్, ధన్‌రాజ్, రమారాజు పాల్గొన్నారు.